# ఏసీబీ వలలో ,

# తహశీల్దారు,ఆర్ఐ, ఆపరేటర్.



**టి మీడియా,సెప్టెంబర్ 17,తల్లడ :**ఒక రైతుకి సంబంధించిన 10 కుంటల భూమి రిజిస్ట్రేషన్ చేయడానికి పదివేల రూపాయల లంచం తీసుకుంటు ఉండగా ఖమ్మం ఏసీబీ డీఎస్పి వై రమేష్ తల్లాడ తహసీల్దార్.ఖమ్మం జిల్లా తల్లడ మండలానికి చెందిన తహసీల్దార్‌తో పాటు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రూ. 10 వేలు లంచం తీసుకుంటూ తహసీల్ కార్యాలయంలో రెడ్‌హ్యాండెడ్‌గా దొరికారు.కొనుగోలు చేసిన భూమి రిజిస్ట్రేషన్ కోసం తల్లడ తహసీల్ కార్యాలయాన్ని సంప్రదించిన బాధితుడిని అక్కడి అధికారులు లంచం డిమాండ్ చేశారు .దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం తహసీల్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేషర్ శివాజీ రాథోడ్ రూ. 10 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు.ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న తహసీల్దార్

మిగతా 2లో

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 37
సంచిక : 38
పేజీలు : 3

గురువారం, సెప్టెంబర్ 18, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## ధరణిలో

# అక్రమంగా ఎంట్రీ

కొంతమందికి 2017వ సంవత్సరం ముందు వరకు భూములే లేవు. దస్త్రాల్లో ఎక్కడా కూడా వారి సమాచారం లేదు. కానీ భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమాన్ని అవకాశంగా తీసుకుని మోసాలకు పాల్పడ్డారు. ఈ మోసానికి కొందరు రెవెన్యూ అధికారుల సహకారం కూడా తోడయ్యింది. వాస్తవానికి ఈ సమాచారం భూ దస్త్రాల్లో ఎక్కడా నమోదు కాలేదు. కానీ ధరణి పోర్టల్లోనూ తమ పేర్లను నమోదు చేయించుకుని, ఈ పట్టా పాసుపుస్తకాలు పొంది రైతుల రూపం ఎత్తారు. 2019 నుంచి కోట్ల రూపాయల ప్రభుత్వ సాయాన్ని కాజేశారు.

టి మీడియా, సెప్టెంబర్ 17, నల్గొండ :

- కోట్లలో రైతుబంధు నిధులు లూటీ
- 2,936 ఎకరాల్లో 3,069 మందికి నకిలీ పట్టాలు

**నల్గొండ జిల్లాలో నకిలీ పాసుపుస్తకాలు దందా**


నల్గొండ జిల్లా తిరుమలగిరి (సాగర్?) మండలంలో ఈ నకిలీ పాసుపుస్తకాలు దందా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వం నుంచి వారసత్వంగా లేదా కొనుగోలు ద్వారా భూమిని పొందినప్పటికీ 3069 మంది యజమానులుగా మారిపోయారు. వారు మొత్తం 2936 ఎకరాలకు యాజమాన్య హక్కులను పొందారు. 2019లో వారికి పాసుపుస్తకాలూ జారీ చేయడం రెవెన్యూ అధికారులకు ఆశ్చర్యం కలిగిస్తుంది.

**సాగు లేకుండా రెవెన్యూ రికార్డులో**

ఇటీవల ప్రభుత్వం తిరుమలగిరి మండలంలో నిర్వహించిన ప్రయోగాత్మక సర్వేలో నకిలీ పట్టాల దందా వెలుగు చూసింది. తిరుమలగిరి మండలంలో చింతపాలెం, తిమ్మాయిపాలెం, చింతపాలెం తదితర గ్రామాలకు సరిహద్దుగా వేల ఎకరాల అటవీ, ప్రభుత్వ భూములు ఉన్నాయి. వీటిలో కొన్నిచోట్ల పలువురు సాగు చేసుకుంటున్నారు. సాగులో లేకున్నా కొందరు తమ పేర్లు రెవెన్యూ రికార్డుల్లో నిక్షిప్తం అయ్యేలా చక్రం తిప్పారు. రెవెన్యూ మాతృ రికార్డు(1బి)ల్లో వారి పేర్లు లేకున్నా ఎల్ఆర్‌యూపీని ఆసరాగా చేసుకుని అక్రమంగా పాసుపుస్తకాలు పొందారు.నాటి ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరాకు రూ. 10 వేలు, కేంద్రం పెట్టుబడి సాయం రూపేణా మొత్తం రూ. 6 వేలు మంజూరు చేశాయి. 2019 నుంచి అక్రమంగా పట్టాలు పొందిన వారు ఈ సాయాన్ని కొలగొట్టారు. ఇలా రూ. కోట్లు వారి ఖాతాల్లో జమయ్యాయి. అక్రమ పట్టాలను గుర్తించిన ప్రస్తుత ప్రభుత్వం రైతు భరోసా నిధులను నిలిపివేసింది. ఆయా పట్టాలను రద్దు చేస్తూ తాజాగా చర్యలు చేపట్టింది.అక్రమం వెనుక పలువురి ప్రమేయం : రెవెన్యూ శాఖ భూమి ఎలా సంక్రమించిందనే లింక్? డాక్యుమెంట్? లేనిదే యాజమానిగా గుర్తించదు. లేదంటే ప్రభుత్వం ద్వారా ఎసైన్డ్? భూమిని పొందైనా ఉండాలి. కానీ ఇవేమీ పొందకుండానే తిరుమలగిరి మండలంలో వేల మందికి అక్రమ పట్టాలు మంజూరు చేసేశారు. ధరణి పోర్టల్లోనూ వారి సమాచారం నమోదు చేశారు. ఈ నేపథ్యంలో అక్రమంగా పట్టాలు పొందిన తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**రికార్డుల పరిశీలన లేకుండానే**

నాడు పనిచేసిన మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది రికార్డులను పరిశీలించకుండానే యాజమాన్య హక్కులు ఎలా కల్పించారనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పహాణీ, 1 బీ రికార్డుల పరిశీలన చేపట్టకుండా కొత్తగా యాజమాన్య హక్కులను కల్పించడం వెనుక పలువురి ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది.అంతేకాకుండా ధరణి పోర్టల్లో సమాచారం ఉంటే క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే భూమిని విక్రయించుకునే వెసులుబాటు ఉంది. దీనిపై ఏవైనా క్రయవిక్రయాలు జరిగాయా, అక్రమ పట్టాలను మార్టిగేజ్? చేసి రుణాలు తీసుకున్నారా అనేదానిపై సమగ్ర విచారణ చేస్తే మరిన్ని అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉంది.




## వాగ్దానాలన్నింటినీ

# అమలు చేస్తున్నాం



- ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పాలన
- డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క



**టి మీడియా,సెప్టెంబర్ 17,ఖమ్మం జిల్లా బ్యూరో:**

ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీనిప్రభుత్వంప్రవేశపెట్టిందని దీనిలో భాగంగా 2030 నాటికి 1 లక్ష 98 వేల కోట్ల పెట్టుబడితో 20వేల మెగావాట్ల పునర్వినియోగ శక్తి ఉత్పత్తి ద్వారా 1,14,000 మందికి ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. పేదల సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డుల పాత్ర చాలా కీలకమైందనిఈ విషయాన్ని ప్రజా ప్రభుత్వం గమనించి అర్హులైన పేద కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు జారీ చేసి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల

మిగతా 3లో




## కమ్యూనిస్టుల త్యాగాలతోనే

# తెలంగాణ విలీనం

- చరిత్రను వక్రీకరిస్తే జాతి క్షమించదు
- వార్షికోత్సవ సభలో బాగం

**టి మీడియా, సెప్టెంబర్ 17,ఖమ్మం :**

కమ్యూనిస్టుల త్యాగాలతోనే భారతదేశంలో తెలంగాణా విలీనమైందని ఇందులో మరో అభిప్రాయానికి తావులేదని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు స్పష్టం చేశారు. తెలంగాణ పోరాట చరిత్రను, కమ్యూనిస్టుల త్యాగాలను వక్రీకరిస్తే జాతి క్షమించదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ ముగింపుసభ బుధవారం ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్లో జరిగింది. అంతకు ముందు

మిగతా 3లో

# అక్రమసంబంధం కోసమే జైలుకు...?

**- విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్**




**టి మీడియా,సెప్టెంబర్ 17,ఖమ్మం :** వివాహేతర సంబంధం కోసమే అడ్డు తొలగించుకునేందుకు సుఫారీ సృష్టించి అక్రమ కేసు పెట్టించి జైలుకు పంపారని ముదిగొండ మండలం సువర్ణపురానికి చెందిన తోట మౌనిక ఆరోపించింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట మౌనిక తన తండ్రితో కలిసి మాట్లాడుతూ.. ముదిగొండ మండలం సువర్ణ పురం గ్రామానికి చెందిన తోట ధర్మారావుతో 15 సంవత్సరముల క్రితం వివాహం జరిగి ఇద్దరు కుమారులని తెలిపింది. మొదటి నుండి తన భర్త అనుమానం వ్యక్తం చేసేవాడని ఎవరితో మాట్లాడిన అక్రమ సంబంధం అంతకట్టేవాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఇంటి చుట్టూ కూడా సీసీ కెమెరాలను ఏర్పాటుచేశాడని పేర్కొంది. అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను వేధిస్తున్నాడని తెలిపింది. తనను అడ్డు తొలగించుకునేందుకు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం సృష్టించి సుపారి మర్డర్ ప్లాన్ చేసుకొని, ఇటు మా తల్లిగారి ఊరు, అటు అత్తగారు ఊరు కాకుండా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎంక్వైరీ పేరుతో పిలిపించి తనకు తెలియకుండానే జైలుకు పంపారని ఆరోపించింది. జైలు నుండి వచ్చిన తర్వాత ఇంటికి, తన ఫోనుకు ఉన్న సీసీటీవీ అనుసంధానం వలన వారి అక్రమ సంబంధం బయటపడిందని తెలిపింది. ఇట్టి విషయమై ముదిగొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని తెలిపింది తనతో వివాహం జరిగి వేరే మహిళలతో అక్రమ సంబంధం, తన పెద్ద కుమారుడిని చూడనీయకుండా వేదనకు గురి చేస్తున్నాడని ఆరోపించింది. తనకు జరిగిన అన్యాయాన్ని పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని వేడుకుంది.



## ఆర్.టి.ఓ. కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

**టి మీడియా, సెప్టెంబర్ 17, భద్రాచలం**
:తెలంగాణ అభివృద్ధి మార్గంలోపయనిస్తున్న సందర్భంగా బుధవారం రోజు ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంఘం వెంకట పుల్లయ్యతో పాటు అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, కార్యాలయ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ

**టి మీడియా, సెప్టెంబర్ 17, పినపాక ప్రతినిధి:**భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వాపురం మండల బిజెపి నాయకులు బుధవారం సీతారామపురం గ్రామంలోవున్న మానవీయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సాధారణ కుటుంబంలో జన్మించి టీ అమ్ముతూ దేశ ప్రధానిగా ఎదిగిన గొప్పనాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. మోడీ సారధ్యంలో భారతదేశం ఆర్థికంగా ప్రపంచ దేశాలకు పోటీగా నిలబటంలో నరేంద్ర మోడీ కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు. అగ్రరాజ్యమైన అమెరికా పన్నులతో ఆంక్షలు విధించినప్పటికీ లెక్కచేయకుండా భారత దేశ అభివృద్ధి కొరకు ప్రపంచ దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ప్రపంచ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రధాని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు తాటిపాముల ఐలయ్య, సురకంటి లింగారెడ్డి, నెల్లిపాక పిఎసిఎస్ డైరెక్టర్ ముస్కు ధనలక్ష్మి, మండల నాయకులు కొల్లులింగారెడ్డి, గోసుల రాములు,జంగిలి వెంకటేశ్వర్లు,పగడాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వాగ్దానాలన్నింటినీ

సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు నూతనంగా 24, 818 మంది కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు జారీ చేశామని దాని ద్వారా 1 లక్ష 3 వేల 166 కుటుంబాలు కుటుంబ సభ్యులు ఉచితంగా రేషన్ పొందుతున్నారన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాలలో 25 కోట్ల తోపున ఖర్చు చేసి చేపట్టిన నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షల ఖర్చులు చేపట్టిన 100 పడకల ఆసుపత్రి భవనం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన క్రిటికల్ కేర్ నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద 35 లక్షల 32 వేల మొక్కలు నాటడం లక్ష్యంగా చేపట్టడం జరిగిందని ఇప్పటివరకు 29 లక్షల 100 మొక్కలు నాటడం జరిగిందన్నారు.

# భరోసా లేని జీపీ కార్మికుల జీవితాలు




**-గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి**

**-యూనియన్ రాష్ట్ర కార్యదర్శి**

**చాగంటి వెంకటయ్య**

**టీ మీడియా, సెప్టెంబర్ 17, సింగరేణి (కారేపల్లి):** గ్రామపంచాయతీ కార్మికుల జీవీతాలు ప్రభుత్వ భరోసా కు నోచుకోవటం లేదని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా మహాసభ బుధవారం కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా హాజరైన చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ ప్రాణాలు పణంగా పెట్టి పంచాయతీ కార్మికులు ప్రజలకు ఆరోగ్య రక్షకులుగా పని చేస్తున్నారన్నారు. 1981 నుండి పంచాయతీ కార్మికులుగా పని చేస్తున్నా నేటికి పర్మినెంట్ కాని పరిస్థితి ఉందన్నారు. జీపి వర్కర్లను కనీసం కార్మికులుగా గుర్తించటం లేదని, ఈఎస్ఐ, పీఎఫ్, భీమా వంటి సౌకర్యాలు కల్పించకుండా పని చేయిస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు పెంచినట్లు పెంచి మల్టీపర్పస్ విధానాన్ని తీసుకవచ్చి వెట్టిచాకిరికి మార్గం చూపిందన్నారు. ఎంపీడబ్ల్యూ విధానంలో సమయాపాలన లేక సరైన, సకాలంలో వేతనాలు లేక కుటుంబాలు అవస్థలు పడుతున్నారనితెలిపారు. రాష్ట్రంలోని 92 వేల మంది పంచాయతీ వర్కర్లకు గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు ప్రతి నెల ఫస్ట్ తేదిన ఇస్తానని జనవరి%-%2024 మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి దానిని అమలు చేయటం లేదన్నారు. కార్మికుల సమస్యలపై మంత్రులకు విన్నవిస్తే సానుకూలంగా స్పందించటమే తప్ప అమలుకు చొరవ చూపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్హత ఉన్న వర్కర్లకు పదోన్నతి, కనీస వేతనం రూ. 26 వేలు, ఉద్యోగ భద్రత, ఎంపీడబ్ల్యూ విధానం రద్దు వంటి సమస్యలపై ఐక్య పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని కోరారు. మహాసభలలో కార్మికుల సమస్యలపై పోరాట కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్, బండ్ల అప్పిరెడ్డి, జిల్లా అధ్యక్షకార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కే.నాగరాజు, పెరుమళ్ల మోహన్‌రావు, నాయకులు కే.నరేంద్ర, బషీరుద్దీన్, ఎస్‌కె. హుస్సేన్, ఎస్.నాగేశ్వరరావు, కొండబోయిన నాగేశ్వరరావు, వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**టీ మీడియా సెప్టెంబర్ 17 కామేపల్లి:**
కామేపల్లి మండల కేంద్రం లో పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామాల్లో బుధవారం ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కామేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ రైతు వేదికలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తారా దేవి, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య అధికారులు డాక్టర్ చందన శిరీష విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి వెంకట్ గ్రామపంచాయతీలో ఆయా పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగరవేసి ప్రజాపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు అంతోని అచ్చయ్య, పలు శాఖల అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో రైల్వే కాంట్రాక్టర్ మృతి

**నివాళ్లు అర్పించిన మాజీ ఎమ్మెల్యే**

**టీ మీడియా, సెప్టెంబర్ 17, సింగరేణి (కారేపల్లి) :**
గుండెపోటుతో రైల్వే సబ్ కాంట్రాక్టర్ కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకు చెందిన గుగులోత్ వెంకట్రావు(52) మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృత దేహాన్ని బుధవారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ సందర్శించి నివాళ్లు అర్పించారు. మృతుడి భార్య, కుమారులు అనిల్, బబ్లూ లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, డైరక్టర్ బాణోత్ హిరాలాల్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, ఏఎంసి మాజీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, నాయకులు అజ్మీర వీరన్న, బాణోత్ రాందాస్, భూక్య కిషన్, భూక్య మోతిలాల్, జర్పుల ప్రసాద్, హరిదాస్, వాంకుడోత్ విజయ్, భూక్య రాంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## పోషణ్ భీ- పడాయి భీశిక్షణ కార్యక్రమం

**టి మీడియా, సెప్టెంబర్ 17,పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండల పరిధిలోని మిట్టగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని 74 మంది అంగన్వాడి టీచర్లకు ఈనెల 15 నుండి 17 వరకు పోషణ్ భీ- పడాయి భీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బూర్గంపాడు సిడిపిఓ రేవతి,సూపర్ వైజర్స్ కె. ధనలక్ష్మి,సావిత్రి హాజరై అంగన్వాడీ టీచర్స్ కుశిక్షణ ఇచ్చారు. 18 వ తారీకు నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసోత్సవ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ కు, హెల్పర్స్ కు యూనిఫామ్ శారీస్ పంపిణీ చేశారు.



## ముమ్మాటికి విద్రోహ దినమే

**టీ మీడియా సెప్టెంబర్ 17 కామేపల్లి** :మండలంలోని పండితాపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో జరిగిన సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాటానికి జరిగిన విద్రోహ దినం సందర్భంగా సభ జరిగింది ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కోలేటి నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వి రాకేష్ లు పాల్గొని మాట్లాడుతూచరిత్రను నిర్మించలేని ఆర్.ఎస్.ఎస్, బిజేపీ పార్టీలు చరిత్రను వక్రీకరించడం అవివేకం. అనేక అసమానతలు నేటికీ రాజ్యమేలుతున్నాయి. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది ముమ్మాటికీ విద్రోహమే వారన్నారు.రాష్ట్రంలో రైతాంగం యూరియా లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు సరిపడా యూరియా సప్లై చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు గుగులోతు తేజ కేలోతు లక్ష్మణ్ ధరావత్ లక్ష్మణ్ చల్ల రాజు పులకని సత్తిరెడ్డి దేవుళ్ళ విశ్వనాథ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ,

వంకాయల సురేష్‌కుమార్ , రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మాలోత్ భాస్కర్‌రావును ఏసీబీ అధికారులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. వీరిని వరంగల్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.



## కారేపల్లి సోసైటీలో ప్రజాపాలన దినోత్సవం

### సోసైటీ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ

**టీ మీడియా, సెప్టెంబర్ 17, సింగరేణి (కారేపల్లి) :**
ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం కారేపల్లి సోసైటీలో నిర్వహించారు. సోసైటీ ఆవరణంలో జాతీయ జెండాను సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మరిన్ని సేవలు అందించటానికి సోసైటీ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీవో) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాని ద్వారా రైతులకు కావల్సిన పనిముట్లు అందుబాటులో ఉంచటం జరుగుతుందన్నారు. దీనిలో రైతులు రూ.2వేలు వాటాధనం చెల్లించి సభ్యులుగా చేరవచ్చున్నారు. సభ్యుల వాటాధనంకు సమానంగా కేంద్ర ప్రభుత్వం గ్రాంటు మంజూరు చేస్తుందన్నారు. వీటితో రైతులకు కావల్సిన వస్తువులను కొనుగోలు చేసి వాటిని తక్కువ అద్దెకు ఇవ్వటం జరుగుతుందన్నారు. దాని వచ్చిన పైకాన్ని వాటాదారులకు పంచటం జరుగుతుంని తెలిపారు. యూరియా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని దూర ప్రాంత రైతులకు గాంధీనగర్‌లో సేల్ పాయింట్‌ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మరిన్నిసేవలు అందించటానికి పాలకవర్గం అలోచన చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి బల్లు హనుమంతరావు, డైరక్టర్లు మర్సకట్ల రోషయ్య, డేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీనివాస్ స్టాప్ అసిస్టెంట్లు ఉండం సాంబశివరావు, దమ్మాలపాటి నాగేశ్వరరావు, ముండ్ల సురేష్, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## మడెంపల్లిలో అధ్వనంగా అంతర్గత రహదారులు

### జీపీ లకు నిధులు విడుదలచేయాలి - సీపీఐ(ఎం)

**టీ మీడియా, సెప్టెంబర్ 17, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం చిన్నమడెంపల్లి గ్రామపంచాయతీలో అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం చిన్నమడెంపల్లి పంచాయతీ, పెద్దమడెంపల్లిలో సమస్యలపై సర్వే నిర్వహించారు. ప్రధాన రహదారి తప్ప మిగతా రహదారులపై నడవలేని పరిస్థితి ఉంది. ప్రధాన రహదారి సీసీ రోడ్డు మూడునాళ్లకే బీటలు వారిపోయింది. రాత్రి సమయంలో వాహనదారులు రోడ్డు పగుళ్లలో చిక్కుకోని ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. ఈసందర్బంగా వజ్జా రామారావు మాట్లాడుతూ పంచాయతీలలో చిన్న పనులు చేయటానికి కూడా నిధులు లేక పారిశుధ్య పనులు ఆగిపోయాయన్నారు. దీంతో రహదారులపై నీళ్ల నిలిచి దోమలకు నిలయాలుగా మారాయన్నారు. ప్రభుత్వం స్పందించి పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎజ్జు రత్నం, ఎర్రమళ్ల రాజు, దార్ల జయరాజు, దేవరాజు, ఎజ్జు భూషణం, ఠాకూరి రమేష్, ఎజ్జు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## గేటు రేలకాయలపల్లి పోడు భూమిలో పత్తి ధ్వంసం

**టీ మీడియా, సెప్టెంబర్ 17,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లి మండలం గేటురేలకాయంలపల్లి సమీపంలో ధర్మసోత్ సూర్యంకు చెందిన పోడు భూమిలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పత్తి పంటను ధ్వంసం చేశారు.



ధర్మసోత్ సూర్యం పోడు భూమి రెండు ఎకరాలలో పత్తిపంటను సాగు చేశాడు. పత్తి పంట పూతకాతకు వచ్చింది. ఈక్రమంలో సూర్యం బుధవారం పోడు భూమికి వెళ్ళి చూడగా పత్తి చేను పీకివేసి ఉండటంతో రైతు అందోళన చెందాడు. పంటకు రూ. వేలాది పెట్టుబడి పెట్టి కాతకు వస్తున్న దశలో పత్తిని పీకివేయటంతో రైతుకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ధ్వంసం అయిన పంట చేనును గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌బాబు, దారావత్ రవిలు సందర్శించారు. పోడు భూమికి హక్కుపత్రం లేక పోవటం, పంట చేలో బూట్లు అచ్చులు ఉండటం తో ఫారెస్టు అధికారులు ధ్వంసం చేసి ఉంటారనే అనుమానంతో కారేపల్లి, ఇల్లందు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వగా తాము అప్రాంతానికి రాలేదని వారు తెల్పారు. పత్తిపంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## న్యూ డెమోక్రటిక్ పార్టీల విలీనం

## సభ పోస్టర్ ఆవిష్కరణ....

**టీ మీడియా సెప్టెంబర్ 17 కామేపల్లి:** మండల కేంద్రంలోని తాళ్ల గూడెం గ్రామ సెంటర్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో విలీన సభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలోకామేపల్లి. కారేపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో గోదారిలోయ పరివాహక ప్రాంతాల్లో విప్లవ కారుల నాయకత్వంలో అనేక ఉద్యమాలు అధిక వడ్డీలు తాండ మాణికులకు వ్యతిరేకంగా పాలేర్ల సమస్యలు ఎట్టి చాకిరిని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు వచ్చాయి ఏజెన్సీ ప్రాంతం ముఖ్యంగా గోదారిలోయ పరివాహక ప్రాంతాల్లో ఆదివాసులను ఇతర పేదలను సమీకరించి 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములను కొట్టించి ప్రజలకు సాధించి పెట్టిన చరిత్ర విప్లవకారులకు ఉన్నది .వీలిన సభ తేదీ24 న ముత్తర్ పాషా పాషా నగర్ క్రీడా మైదానం, గాంధీ సెంటర్ బయ్యారం న్నారు. శాంతి చర్చలు జరపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ నాయకులు జరుపల రామ్ సింగ్. సుంకరి బుచ్చయ్య. దంతాల నారాయణ. అజ్మేరా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నారి స్వశక్తి కుటుంబ అభియాన్.



**టీ.మీడియా,సెప్టెంబర్17,చింతూరు:**చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం నారీ స్వశక్తి కుటుంబ అభియాన్ కార్యక్రమం డాక్టర్ కోటిరెడ్డి, ముఖ్యఅతిథిగా బిజెపి మండల మాజీ అధ్యక్షులు డి వీఎస్ రమణారెడ్డి( చిట్టిబాబు) ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ డాక్టర్ కోటిరెడ్డి సిబ్బందితో ఆధునిక యుగంలో మహిళలకు వస్తున్న వ్యాధులు వాటి నివారణ గూర్చి, సోదాహరణంగా వివరించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్వశక్తి అభియాన్ కార్యక్రమం ఈనెల 17వ నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతోందని వివరించారు. ఈ సందర్భంగా ప్రతి మహిళ తన ఆరోగ్యం కాపాడుకుంటామని, ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటామని, ఆరోగ్యమైన జీవనశైలిని అనుసరించేందుకు ఇతరులను కూడా ప్రోత్సహిస్తామని, ఆరోగ్యవంతమైన, శక్తివంతమైన, ఆనందకరమైన కుటుంబాన్ని నిర్మించడంలో తన వంతు కృషి చేస్తామని సిబ్బందిచే నారి స్వశక్తి కుటుంబ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం



**టి మీడియా, సెప్టెంబర్ 17,పినపాక ప్రతినిధి:**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం అశ్వాపురం మండల బిజెపి నాయకులు మొండికుంటలో జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఐకార్ మెంబర్ ముస్కు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్యం వచ్చినప్పటికీ తెలంగాణలోని హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం నవాబు పరిపాలనలోనే ఉందని, నిజాం రజాకార్ల నిరంకుశ పాలనకు అనేకమంది పోరాటం చేసి మాన ప్రాణాలను కోల్పోయారని పేర్కొన్నారుఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా సెలవు దినంగా ప్రకటించి అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాటిపాముల ఐలయ్య సురకంటి లింగారెడ్డి నెల్లిపాక పిఎసిఎస్ డైరెక్టర్ ముస్కు ధనలక్ష్మి, మండల నాయకులు కొల్లులింగారెడ్డి, గోసుల రాములు,మాదిరెడ్డి వెంకటరెడ్డి, కడమంచి రాజేష్, పగడాల కృష్ణారెడ్డి, జంగిలి వెంకటేశ్వర్లు,పాటి వెంకటరెడ్డి, సోమ వెంకటరెడ్డి, సురకంటి మల్లారెడ్డి, ఆవుల సత్యనారాయణ పాల్గొన్నారు

## కారేపల్లి లో స్వచ్ఛతాహి సేవ ర్యాలీ



**టీ మీడియా, సెప్టెంబర్ 17,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో స్వచ్ఛత హీ సేవ%-%2025 లో భాగంగా సింగరేణి గ్రామంలో గల ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి. స్వచ్ఛత్సవ్ పక్షోత్సవాలు ప్రారంభించారు. ఇవి అక్టోబర్ 2 వరకు కొనసాగనున్నాయి అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి శ్రీనివాస్ రావు, ఎంఈఓ దుగ్గిరాల జయరాజు , ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్ , గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రూ పాల్గొని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామాలు, పాఠశాలలు, రహదారుల్లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు, గాంధీ జయంతి నాటికి పరిశుభ్రత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు..

**టీ.మీడియా,సెప్టెంబర్17,చింతూరు**
:బీజేపీ పార్టీ సీనియరు నాయకులు నామల. శ్రీనివాసు మరియు కూటమి నాయకులు ఆధ్వర్యంలో ప్రధాని మోదీ 75వ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది,పాల్గొన కూటమి నాయకులు నామల. శ్రీనివాసు, లచ్చు,తమ్మినేడి.వెంకట రామయ్య (రామారావు),ఓబీలానేని. నరసింహారావు,గడ్డం. సురేష్,పొదిలి. రామారావు, ముత్యాల.శ్రీరాములు, ఎండిజహంగీర్,కట్ట. శంకర్, పయ్యాలా.నాగేశ్వరావు,జల్లి.నరేష్,తీగల.రవి, తీగల.కవిత,జానీ,బాలాజీ, భాస్కర్, దాసరి రవి శంకర్, వెంకటేశ్వర్లు, ప్రదీప్,హర్షవర్ధన్, జంపన్న,గణేష్,క్రాంతి, ప్రసాద్,నాగరాజు,పొశేశ్వర రావు పాల్గొనడం జరిగింది.

## కమ్యూనిస్టుల త్యాగాలతోనే

సి.పి.ఐ శ్రేణులు కదంతొక్కాయి. పాత బస్టాండ్ సెంటర్ నుంచి జెడ్పీ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. జనసేవాదళ్ కార్యకర్తలు నిర్వహించిన కవాత్ పట్టణ, నగర ప్రజలను ఆకట్టుకుంది. వైరా రోడ్ అరుణావర్ణం పులుముకుంది. జెడ్పీమీటింగ్హాల్లో జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణా సాయుధపోరాటం నాటి సామాజిక, ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన లేని వారు ఇదిమతపరమైనపోరాటంగాచిత్రీకరించేందుకుప్రయత్నిస్తున్నారన్నారు. కమ్యూనిస్టుల త్యాగం, పోరాటం లేకుడండా విలీనం జరగలేదన్నారు. ఆర్థిక అంతరాలు, మతోన్మాధం తదితర అంశాలపై బహుముఖ పోరాటాలు నిర్వహించడమే అమరులకు సరైన నివాళి అన్నారు. సి.పి.ఐ జిల్లా సహాయకార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా, సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, బి.జి. క్లైమెంట్, మహ్మద్ సలాం. అజ్మీర రామ్మూర్తి తదితరులు. పాల్గొన్నారు.
సాయుధ పోరాటవారోత్సవాల ముగింపును పురస్కరించుకొని ఖమ్మంలో సి.పి.ఐ శ్రేణులు కదం తొక్కాయి. వందలాది మంది జనసేవాదల్ కార్యకర్తలు కవాత్ నిర్వహించారు. ఎర్రజెండా చేబూని నినాదాలు చేస్తూ సాగిన ఈ కవాత్ నగర ప్రజలను ఆకర్షించింది. పాత బస్టాండ్ సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన అంబేర్కర్ సెంటర్ మీదుగా జెడ్పీ మీటింగ్ హాల్ వరకు సాగింది. పెద్ద



## మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, సెప్టెంబర్ 17 ,కొణిజర్ల :**
రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు బుధవారం అధికారులు ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి జనగణమన గీతాన్ని ఆలపించి వందనం చేశారు. మండల అభివృద్ధి కార్యాలయం లో ఎంపీడీవో ఉపేంద్రయ్య, రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ అరుణ లు జెండాను ఎగురవేయగా, గ్రామ పంచాయితీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## బంగారు తెలంగాణ సాధనలో సింగరేణి కీలకం

**టి మీడియా, సెప్టెంబర్ 17, పినపాక ప్రతినిధి:**
అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ, బంగారు తెలంగాణ గా రూపుదిద్దుకోవడంలో సింగరేణి పాత్ర కీలకమైన దని మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్ అన్నారు. బుధవారం జిఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఉద్యోగులందరితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం అతివాదులు, మితవాదులు, సబ్బండ వర్గాలు త్యాగాలు చేశారని, నిజాం పాలన నుండి తెలంగాణ విముక్తి కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని, వారి త్యాగాలే తెలంగాణ ఆవిర్భావానికి పునాదిగా నిలిచాయన్నారు. త్యాగాల స్ఫూర్తితో తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని, సింగరేణి బంగారమైతేనే, తెలంగాణ బంగారమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి వెంకటరామారావు, ఎస్ ఓ టు జి ఎం శ్రీనివాస చారి, డీజీఎం ( పర్సనల్) ఎస్ రమేష్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ రాంగోపాల్, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.